# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పాఠశాల విద్య
## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
## అభ్యసన ఫలితాలు

తరగతి : 7 విషయం : తెలుగు

**వినడం మాట్లాడడం**

* చదివిన విషయాల గురించి ఆలోచించి మెరుగైన అవగాహన కొరకు ప్రశ్నలు అడుగుతారు
* ఏదేని రచనను చదివినపుడు అందులోరచయిత అంతర్లీనంగా తెలిపిన భావాలనుగ్రహించ గలరు. తమ జీవితానుభవాల సందర్భాలలో ఆ రచయిత వెలివరిచిన భావాలను ఆమోదించడం వ్యతిరేకించడం చేస్తూ భావాలను వ్యక్తపరచగలరు.
* ఏదేని చిత్రమును లేదా దృశ్యమును చూపినపుడు కలిగిన అనుభూతులను తన స్వంతంగా మౌఖిక/సాంకేతికభాషలలో వ్యక్తపరచగలరు.
* వివిధ సున్నితమైన అంశాల విషయంలో (ఉదా: జాతిమత, కుల, వర్గలింగ వివక్షలు, ఆచార వ్యవహారాలు) తన తర్కమును మౌఖికంగా వ్యక్తపరచగలుగుతారు.
* ఉపన్యాసాలు, వక్తృత్వాలు, వార్తలు విని అర్థం చేసుకొని ప్రతిస్పందిస్తారు.
* వివిధరకాల సాహిత్య ప్రక్రియలలో భేదాలు గుర్తించి అవగాహనతో అభిప్రాయాలు వ్యక్తీకరిస్తారు.

**చదవడం**

* వివిధ రకాల రచనలను చదివి జట్టులో చర్చిస్తారు.
* స్థూలంగా చదివిన పాఠ్యాంశాలలోని సూక్ష్మ విషయాలను అర్థం చేసుకోగలుగుతారు.
* ఏదేని పాఠ్యాంశాన్ని సూక్ష్మంగా పరిశీలించి అధ్యయనం చేసి దానిలోని ప్రత్యేక అంశాలను శోధించగలుగుతారు
* వివిధ సామాజిక, ప్రాకృతిక అంశాలపై, సంఘటనల పై తమ తర్కబద్ధ ప్రతిస్పందనని చూపుతారు. (ఉదా: "వర్ష ఋతువులో నేల సస్యశ్యామలంగా మారడం" అనే విషయం పై చర్చ)
* వివిధ సందర్భాలలో వ్యక్తులు ఉపయోగించే పదాలను విన్న విషయాలను తమదైన శైలిలో వ్రాయగలరు.(ఉదా॥ తమ వీధిలోని వివిధ వ్యక్తుల మధ్య సంభాషణలు మొ॥)
* చదివిన విషయాలపై తమ భావాలను ప్రకటిస్తూ మెరుగైన భావగ్రహణ కోసం ప్రశ్నలు అడగడం, చర్చించడం చేయగలరు.

**వ్రాయడం**

* బోధనా భాషలోని వివిధ రకాల పఠన సామాగ్రిని (వార్తాపత్రికలు, కథలు, విషయ విశ్లేషణలు, ఇంటర్నెట్ లోని పబ్లిషింగ్స్ ...మొ॥) అర్థం చేసుకుంటూ చదివి వాటిలో తమకు నచ్చిన/నచ్చని అంశాలపై వ్యాఖ్యానించగలరు.
* తమ స్వీయానుభవాలను తమదైన భాషాశైలిలో వ్రాయగలరు.
* హస్తకళ, చిత్రకళ, వ్యవసాయం, నృత్యం వంటి వివిధ కళారూపాలలకు సంబంధించిన విషయాల వివరణ.
* వివిధ సందర్భాలలో ఇతరుల ద్వారా ప్రయోగింపబడ్డ పదాలను విన్న విషయాలను తమదైన శైలిలో వ్రాయగలరు. (వినడం,మాట్లాడటం). ఉదా: తమ వీధిలోని వివిధ వ్యక్తుల మధ్య సంభాషణలు మొ॥నవి

**పదజాలం**

* ఒక పాఠ్యాంశాన్ని చదివేటపుడు దాన్ని అర్థంచేసుకునేందుకు, అవసరాన్ని బట్టి తోటి విద్యార్థుల, లేదా తమ ఉపాధ్యాయుల సహాయము తీసుకుంటారు. సందర్భానుసారంగా పదకోశము/ మాన చిత్రము / అంతర్జాలము లేదా ఇతర పుస్తకముల సహాయము కూడా తీసుకుంటారు.
* విభిన్నాంశాలు, విషయాలను వ్రాసేటప్పుడు తగిన పదాలను, వాక్యాలను, జాతీయాలను, సామెతలను, విరామ చిహ్నాలను మరియు వ్యాకరణాంశాలను కాలం, క్రియావిశేషణము, లింగవచనములు, పదయుగ్మములు (జంటపదాలు) మొ॥నవి సందర్భానుసారంగా ప్రయోగిస్తారు.

**సృజనాత్మకత**

* కథలు, కవితలు చదివి, వివిధ రకాల లేఖన పద్ధతులకు శైలిని గుర్తిస్తారు. ఉదా:- భావాత్మక, కథ, వర్ణనాత్మకథ, ప్రకృతి చిత్రీకరణ మొ॥వి.
* గోడపత్రికలు / పత్రికలు మొదలైన సామగ్రి కొరకు రకరకాల సహాయ వస్తుసామగ్రిని సేకరిస్తారు, వ్రాస్తారు, వాటికి సంపాదకులుగా వ్యవహరిస్తారు.
* గేయాలను, కథలు, పొడిగించడం చేస్తారు. లేఖలు దరఖాస్తులు రాయగలుగుతారు.

**ప్రశంస**

* తమ ప్రాంతంలో ఉన్న జానపద గీతాలు కథలను గురించి చర్చించగలరు. ప్రశంసించగలరు
* వివిధ పఠన సామగ్రిలో ఉపయోగించిన పదాలను జాతీయాలను లోకోక్తులను, ఛలోక్తులను అర్థం చేసుకుంటూ వాటిని ప్రశంసించుతారు.
* బాలికలు, ప్రత్యేకఅవసరాల పిల్లలు తమతో సమానమని గుర్తించి వాళ్లను ప్రశంసించగలుగుతారు.
* ఇతర భాషలు, మతాలు, సంస్కృతులను సవ్యంగా అర్థం చేసుకొని మంచిని గ్రహిస్తారు. గౌరవిస్తారు. ప్రశంసించగలుగుతారు.

**భాషను గురించి తెలుసుకుందాం**

* భాషలోని సూక్ష్మాంశాల అధ్యయనం, భాషావ్యవస్థ, శైలుల అధ్యయనంలో క్రొత్త పదాలనుప్రయోగిస్తారు. (ఉదా:-ఏదేని కవితలోఉపయోగించిన ప్రత్యేక పదాలు/సమాసాలు, పదబంధాలు), (చదవడం,వ్రాయడం) కనకపు సింహాసనమున శునకము..... అన్నులమిన్న, శంభుతీర్థం... మొ॥
* విభిన్నాంశాలు, విషయాలను వ్రాసేటప్పుడు తగిన పదాలను, వాక్యాలను, జాతీయాలను, సామెతలను, విరామ చిహ్నాలను, మరియు వ్యాకరణాంశాలను కాలం, క్రియావిశేషణము, లింగ వచనములు, పదయుగ్మములు (జంటపదాలు) ...మొ॥నవి సందర్భానుసారంగా ప్రయోగిస్తారు.
* వాక్య భేదాలను స్పష్టంగా గుర్తించగలుగతారు.